ప్రజాశక్తి
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

సభా వేదికపై అభివాదం

పిడిఎఫ్ అభ్యర్థి నామినేషన్‌కు ప్రభంజనం

లక్ష్మణరావుకు నీరాజనం

- కెఎస్ నామినేషన్ దాఖలు
- వేలాదిగా తరలి వచ్చిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, ప్రజా సంఘాలు
- గుంటూరులో సభ, ర్యాలీ
- ఓటర్ల నుండి మంచి స్పందన : కెఎస్

నామినేషన్ దాఖలు చేస్తున్న లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫోరం (పిడిఎఫ్) అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సోమవారం నామినేషన్ దాఖలు చేయగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, తదితర ప్రజా సంఘాల కార్యకర్తలు వేలాది మంది తరలి వచ్చారు. స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సభలో దాదాపు 70 సంఘాల నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి, యువజన నాయకులు చందు మద్దతు తెలిపారు. కెఎస్ లక్ష్మణరావుకు నామినేషన్ ఫీజును అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అందచేశారు. అనంతరం వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి నగరంపాలెం మీదుగా కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ జరిగింది.

తొలుత యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో కెఎస్ వితపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తప్పు చేస్తే తప్పని చెబుతూ, మంచి చేస్తే అభినందిస్తూ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని అన్నారు. ఎన్నో ఆశలతో ప్రజలు కూటమి ప్రభుతాన్ని ఎన్నుకున్నారని, కానీ 8 నెలలకే అసంతృప్తి పెద్ద ఎత్తున వస్తోందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రాబోయే కాలంలో 15 వేల పాఠశాలలు మూతపడబోతున్నాయని చెప్పారు. నిర్బంధం పెరగుతుందన్నారు. ఈ నేపథ్యంలో లక్ష్మణరావు లాంటి నిజాయితీ పరులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చట్ట సభలలో బడా కోటీశ్వరులు పెరిగిపోయారని, మన కోసం మనమే చట్టాలు చేసుకోవాలని చట్ట సభలను కూడా ఆక్రమించారన్నారు. దీంతో ప్రజా సమస్యలు వారు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. చట్ట సభల్లో ప్రజల కోసం నిలబడే వ్యక్తి లక్ష్మణరావు అని తెలిపారు. ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ కెఎస్ లక్ష్మణరావు ఎన్నిక రాష్ట్రానికి చారిత్రాత్మక అవసరం అన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్ల ప్రాతినిధ్యం ఉండాల్సిన సీట్లలో కూడా ఇప్పటికే కొన్నింటినీ రాజకీయ పార్టీలు ఆక్రమించాయని, (మిగతా 2లో)

అంతుచిక్కని వ్యాధితో కోళ్ల మృతి ?

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పలు గ్రామాల్లో బాయిలర్ కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడుతున్నాయి. పలు కోళ్ల ఫారాలు, చికెన్ షాపుల్లో మత్యువాత పడుతున్నా అధికారులు స్పందించడంలేదు. వత్సవాయి, ఖమ్మంపాడు, తాళ్లూరు, మక్కపేట, భీమవరం తదితర గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో 45 రోజులపాటు పెరిగిన (మిగతా 2లో)

WANTED
ప్రజాశక్తి దినపత్రిక
విజయవాడ సిటీ, తిరువూరు, మచిలీపట్నంలలో పనిచేసేందుకు సిబ్బంది కావలెను.
➡ విజయవాడ సిటీ - మార్కెటింగ్ ఇన్‌ఛార్జి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, విలేఖర్లు
➡ ఎన్‌టిఆర్ జిల్లా - స్టాఫ్ రిపోర్టర్
➡ తిరువూరు - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
➡ మచిలీపట్నం - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
ఆకర్షణీయమైన వేతనం, అలవెన్సులు ఇవ్వబడును.
ప్రజాశక్తి భవన్
అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరుజిల్లా.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 94900 99 206

పౌర సరఫరాల శాఖ రూటే

సప రేటు

యథేచ్ఛగా వసూళ్ల పర్వం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

ప్రభుత్వ శాఖల్లో పౌరసరఫరాల శాఖకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ శాఖలో ప్రతి పనీ నగదు లావాదేవీలతో ముడిపడి ఉంటుంది. దీంతో కొందరు ఉద్యోగులు ఈ శాఖలో విధులు నిర్వహించేందుకు ఉత్సుకత చూపుతారు. ఈ నేపథ్యంలో కొంతమంది అధికారులు, సిబ్బంది తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. ఆ శాఖకు సంబంధించిన పనులపై వచ్చే వారికి చుక్కలు చూపుతున్నారని బాహాటంగానే ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో ఫైలుకు ఒక్కో రేటు నిర్ణయించి మరీ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పెద్దఎత్తన చర్చ సాగుతోంది.

జిల్లా పౌరసరఫరాల శాఖలో పగలంతా అందరూ కార్యాలయంలోనే ఉన్నా కొందరు అధికారులు, సిబ్బంది తమకు కావల్సిన, 'ఉపయోగపడే' పనులు మాత్రం సాయంత్రం 6 గంటల తర్వాత చక్క బెట్టుకుంటున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజూ సాయంత్రం ఆరు గంటలు దాటిన తర్వాత మచిలీపట్నంలోని జిల్లా పౌర సరఫరాల కార్యాలయం వారి వారి పనులతో వచ్చే వారితో కిటకిటలాడుతుండడమే ఇందుకు ఉదాహరణ. అప్పటికి కార్యాలయ ఉద్యోగులందరూ వెళ్లిపోయినా ఆ శాఖ అధికారితోపాటు కీలకంగా వ్యవహరించే ఒకరిద్దరు మాత్రమే అందుబాటులో ఉండి పనులు చక్క బెట్టుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈశాఖలో ఏ పని పూర్తి కావాలన్నా కచ్చితంగా ముడుపులు సమర్పించుకోవాలనే ఆరోపణలు పెద్దఎత్తున వినబడుతున్నాయి. ఈ శాఖ పరిధిలో ప్రజలకు అవసరమైన నిత్యావసరాలైన రేషన్ బియ్యం, గ్యాస్, పెట్రోల్ బంకులతోపాటు రైస్ మిల్లుల అనుమతి, రెన్యువల్ తదితర కార్యకలాపాలు జరుగుతుంటాయి. ఇవన్నీ నగదు లావ దేవీలతో ముడిపడి ఉంటాయి. ఈ నేపథ్యంలోనే ఒకో విభాగానికి ఒక్కో రేటు నిర్ణయించి మరీ వసూలు చేస్తుంటారని ఆయా విభాగాల పనులు కోసం వచ్చే వారు చర్చించుకోవడం గమనార్హం. ఇందుకోసం ఆ అధికారికి నమ్మకమైన ఇద్దరు ఉద్యోగులను ఏర్పాటు చేసుకున్నారని చెబుతున్నారు. వీరిలో ఒకరని కార్యాలయంలో, మరొకరు ఓ డివిజన్ స్థాయి అధికారిని జిల్లావ్యాప్తంగా వసూళ్లకు ఉపయోగించుకుంటున్నారని ఆ శాఖ సిబ్బందే జిల్లా స్థాయిలో చర్చించుకుంటున్నారంటే అక్రమ వసూళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇలా వసూళ్లకు పాల్పడుతున్న అధికారి వేధింపులు భరించలేక గతంలో పలు డివిజన్లలో డీలర్లు ధర్నాలు చేసిన సందర్భాలున్నాయి. నూతన పెట్రోల్ బంకుల ఏర్పాటు, అలాగే గ్యాస్ కంపెనీల అనుమతులు, పర్యవేక్షణ, ఎండియు వాహనాల నిర్వహణ, నూతన రైస్ మిల్లుల అనుమతులు, రెన్యువల్ తదితర ముఖ్యమైన కార్యకలాపాలు జరుగుతుంటాయి. జిల్లా (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

సప 'రేటు'

వ్యాప్తంగా ఎండియు వాహనాలు 336, రైస్ మిల్లులు 162, గ్యాస్ ఏజెన్సీలు 41, పెట్రోలు బంకులు సుమారు 170 వరకు ఉన్నట్లు ఆ శాఖ అధికారులు లెక్కలు చెబుతున్నారు. వీటికి సంబంధించి విభాగాల వారీగా రేట్లు నిర్ణయించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పెద్దఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. వీటికి కార్యాలయ నిర్వహణ, ప్రోటోకాల్ ఖర్చులు అని పేరు పెట్టడంతో ఆ శాఖ ఉద్యోగులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ముడుపులు అందని ఫైళ్లు పక్కన పెట్టిన సందర్భాలు కూడా లేకపోలేదు. అయితే ఆ ఫైళ్లకు సంబంధించిన వ్యక్తులు అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ఆశ్రయించి అక్కడ నుంచి ఆ అధికారికి ఫోన్ ద్వారా హెచ్చరికలు కూడా జారీ చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అంతేకాకుండా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన సందర్భాలున్నాయి.

అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృతి ?

బాయిలర్ కోళ్లు అంతుచిక్కని వ్యాధితో చనిపోవడంతో యజమానులు ఆందోళన చెందుతున్నారు. కోళ్ల పెంపకానికి పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో నష్టాల్లోకి వెళుతున్నామని చెబుతున్నారు. అలాగే కోళ్ల కొనుగోలు చేసిన తర్వాత చికెన్ షాపుల్లోనూ మృత్యువాత పడుతుండడంతో షాపుల నిర్వాహకులూ నష్టపోతున్నారు. కొనుగోలు చేసిన తర్వాత తెల్లవారేసరికి చనిపోతున్నాయని చికెన్ షాపు యజమానులు చెబుతున్నారు. కోళ్ల ఫారాల యజమానులను అడిగితే తమ వద్ద బాగానే ఉన్నాయని, తమకు ఎలాంటి సంబంధం లేదని సమాధానం ఇస్తుండడంతో షాపుల నిర్వాహకులు అవాక్కవుతున్నారు. కోళ్ల మృత్యువాత విషయం మాత్రం ఫారాలు యజమానులు, షాపుల నిర్వాహకులు బయటకు చెప్పడంలేదు. ఎక్కడ తమ వద్ద కొనుగోళ్లు చేయరోనని ఉద్దేశంతో ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై విస్తతమైన చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం శాఖాధిపతులతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సర్కిల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాన్ పై విస్తతంగా అవగాహన కల్పించాలని కోరారు. దానికనుగుణంగా వినియోగదారులను గుర్తించి వారితో ఒక సమావేశం నిర్వహించి 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ వాడకని సంపూర్ణంగా నగరపాలక సంస్థ నిషేధిస్తోంది అన్న విషయాన్ని తెలపాలని అన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వలన పర్యావరణానికి కాకుండా ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుందని, కావున పర్యావరణ పరిరక్షణ మరియు నగర పౌరుల ఆరోగ్యం కొరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్‌ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జీవిజి ఎస్ వి ప్రసాద్, ఎంజాయ్ చెయ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు నీరాజనం

మిగిలిన వాటిని ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. ప్రజల గొంతుక మండలిలో వినిపించటానికి పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ కులం, డబ్బు వంటి ఇతర ప్రలోభాలకు లొంగకుండా ప్రజల కోసం పనిచేసే కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా విలువలను కాపాడుకుంటూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిజాయితీగా పని చేస్తున్నామన్నారు. నిజాయితీకి ఓటర్లు పట్టం కట్టాలన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కెఎస్ లక్ష్మణరావు ఈ నియోజకవర్గానికే కాకుండా, రాష్ట్రంలో పోరాడే వారందరికీ ప్రతినిధి అని చెప్పారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి ప్రచారంలో ఓటర్ల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. గ్రాడ్యుయేట్లు, టీచర్ల వారి ప్రాతినిధ్యం కోసం రాజ్యాంగం కేటాయించిన స్థానాల్లోనూ రాజకీయ పార్టీలు పోటీ చేస్తున్నాయని చెప్పారు. 2007లో శాసన మండలి పునరుద్ధరించిన నాటి నుండి 18 ఏళ్లలో 14 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గెలుపొంది అత్యంత నిజాయితీతో పనిచేస్తున్నామని, భవిష్యత్‌లోనూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి చీష్టి, ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్స్ అసోసియేషన్ నాయకులు నాగయ్య, ఐలు జాతీయ నాయకులు నర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రమేష్, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు కుమార్, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు స్వాతి, సచివాలయ ఉద్యోగుల సంఘాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనురాధ, డాక్టర్ వసుంధర, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు సిహెచ్.నాగబ్రహ్మాచారి, సన్ అసోసియేసన్ నాయకులు యశ్వంత్, నర్సింగ్ అసోసియేషన్ నాయకులు స్వచ్ఛంద ప్రసాద్, జె.ఎల్.అసోసియేషన్ నాయకులు కైలాష్‌నాద్, మేధావుల ఫోరం నాయకులు అవధానుల హరి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు గాంధీ, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రవిశంకర్, ఎఐటియుసి నగర అధ్యక్షులు అంజిబాబు, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌పి మనోహరకుమార్, కెఎ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరెడ్డి, ఎం మోహనరావు, బాపట్ల జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు ఎ శ్రీనివాసరావు, కె వినయ్‌కుమార్, ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఎ సుందరయ్య, కృష్ణాజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి షౌకత్ హెస్సెన్, బి కనకారావు, ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ముస్తాఫా ఆలి, ఆర్.రవికుమార్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

సందడిగా.. భారీ ర్యాలీగా..

నామినేషన్ సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు ఐ.వెంకేటశ్వరరావు, బి.గోపిమూర్తి, మాజీ ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు తదితరులు ర్యాలీలో అగ్రభాగాన నడవగా, వేలాది మంది కార్యకర్తలు జెండాలు చేతబూని ర్యాలీలో నడిచారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, వివిధ రంగాల ప్రజలు వేలాది మందితో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. డప్పు దరువులకు కార్యకర్తలు నృత్యాలు చేశారు. టపాసులు కాలుస్తూ సందడి చేశారు. కెఎస్‌ను గెలిపించాలంటూ దారి పొడవునా నినాదాలతో హోరెత్తింది. మార్గ మధ్యలో పలు సంఘాల నాయకులు పూలు, మాలలతో స్వాగతం పలికి మద్దతు ప్రకటించారు.

బియ్యం పక్కదారి పట్టకుండా నిఘా : కలెక్టర్

ప్రజాశక్తి-భవానీపురం: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే పేదల బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా పెట్టడం జరిగిందని, ఎక్కడా అవకతవకలకు ఆస్కారం లేకుండా ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. భవానీపురంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదామును కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. కస్టమ్ మిల్లిడ్ రైస్ (సీఎంఆర్)లో పీడీఎస్ బియ్యం ఏమైనా కలిశాయా.. లేదా? నిర్దేశ ప్రమాణాల ప్రకారమే మిల్లులు సీఎంఆర్ కింద బియ్యం ఇస్తున్నాయా.. లేదా? అని నిర్ధారించే రైస్ ఏజ్ టెస్ట్, నాణ్యతా పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. సరుకు నిల్వ పరిమాణాలతో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం విజయవాడ అర్బన్ పరిధి సీతారాంపురంలోని నెం.225 చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్సు, ఆన్‌లైన్ ప్రకారం స్టాక్ వివరాలు, సరుకు నాణ్యతతో పాటు డీలరు సక్రమంగా రికార్డులు నిర్వహిస్తున్నారా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులు సీఎంఆర్ కింద ఇచ్చే బియ్యంలో రీసైకిల్ చేసిన పీడీఎస్ బియ్యం కలిపే అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి బఫర్ గోదామును ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లు, ఎండీయూ ఆపరేటర్ల కార్యకలాపాలు తదితరాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని 957 రేషన్ దుకాణాలను, ఏడు ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి, నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.

CHANGE OF NAME

I, **VEERLA SUNEETHA (old name),** W/o. VEERLA SATISH, Resident of Flat No.501, Sundars East, Bode Prasad Water Plant, Brundavan Colony, Poranki, Krishna-521137, A.P., India., i have changed my name as **VEERLA SUNITHA (new name), W/o. VEERLA SATISH.** Hereafter my name is known as **VEERLA SUNITHA, W/o. VEERLA SATISH** for all purposes.

CHANGE OF SURNAME

I, **VEERALA SATISH.** (old Surname), S/o. VEERLA SESHAGIRI RAO, Resident of Flat No.501, Sundars East, Bode Prasad Water Plant, Brundavan Colony, Poranki, Krishna-521137, A.P., India., i have changed my Surname as **VEERLA SATISH** (new Surname), S/o. **VEERLA SESHAGIRI RAO.** Here after my Surname is known as **VEERLA SATISH, S/o. VEERLA SESHAGIRI RAO.** for all purposes.

10వ తరగతి మార్కుల మెమో పోయినది

నేను రామోజు రవితేజ రామోజు గోవిందు, నివాసం : డోర్ నెం. 5-6-51, గుంటూరు బాపనయ్య వీధి, లంబాడీపేట, విజయవాడ.

నా యొక్క 10వ తరగతి ఒరిజినల్ మార్కుల మెమో నెం. 1612102763 (పిపి 193025/2016) ది.8-2-2025 తేదీన సితార సెంటర్ దగ్గర బండిమీద నుండి పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్‌కి ఫోన్ చేసి అప్పగించవలెను.

ఫోన్ నెం. :9299909744

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 15వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, నూజివీడు
ఐ.ఏ.నెం. 1069/2024 ఇన్ ఓ.యస్.నెం. 99/2014

బిట్వీన్:
గేరా మారియో ఆంథోనీ వగైరాలు ...పిటీషనర్స్
మరియు
కేసినేని శ్రీదేవి మరియు యితరులు ...రెస్పాండెంట్స్
టు:- రెస్పాండెంట్స్
5. తమ్మిన మురళీధర్, తండ్రి: రాజ్ కుమార్, వయస్సు 25 సం॥., డోర్ నెం. 9-14-4, రాయనవారి వీధి, కొత్తపేట, విజయవాడ పట్టణం, కృష్ణాజిల్లా.
12. వడిపిన శారద, భర్త: జనార్ధనరావు, తండ్రి: హనుమంతరావు, వయస్సు 51 సం॥., డోర్ నెం. 9-14-4, రాయనవారి వీధి, కొత్తపేట, విజయవాడ పట్టణం, కృష్ణాజిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో 5 మరియు 12 రెస్పాండెంట్స్ అయిన మీరు పైన పేర్కొనిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా **ది. 17-02-2025 సం॥రం తేదీన** వున్నది. సదరు తేదీన **ఉదయం 10:30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా)

డి.యమ్.వి.పి. శేఖర్
న్యాయవాది
నూజివీడు

నూజివీడు
ది.10-02-2025

IN THE COURT OF THE HON'BLE I ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.P.No. 396 OF 2024

Between:
Usha Laxman Shinde and others ...Petitioners
AND
Kanuganti Devi Sriprasad and Others ...Respondents
To,
R-2: Jangam Shiva Kumar,
S/o. Not Known, Aged: 23 years, Occ: Owner, R/o. H.No. 1-98, Muppireddpally, Village Lage Toopran Mandal, Machilipatnam Port, Machilipatnam, Andhra Pradesh State- 521003.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and R1 & R3. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **28-03-2025** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)

Sd/- **L.R.PRAKASH,**
C.D.ARUNA,
H. SHARON, Advocates,
H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తిరువూరు
ఓ.యస్.నెం. 160/22

బిట్వీన్
01.గొట్టముక్కల సాంబశివరావు (డైడ్)
02. కొలసాని సిరీష W/o శ్రీనివాసరావు, R/o గోవిందరావుపేట పోస్టు అండ్ మండలం, ములుగు జిల్లా, తెలంగాణా రాష్ట్రం .... పిటిషనర్స్ / వాదిలు
మరియు
తాటికొండ వెంకటేశ్వరా చారి S/o లక్ష్మీనారాయణా చారి, R/o అప్పన్నల పేట, రాజుపేట, తిరువూరు, యన్.టి.ఆర్. జిల్లా .... రెస్పాండెంట్ / ప్రతివాది

నేను పై దావాలో వాదినై యున్నాను, సదరు దావాలో నీవు ప్రతివాదివై యున్నావు. ఈ దావాలో మొదటి వారి అయిన మా నాన్నగారు చనిపోయి నందున నేను దావాలో రెండవ వారిగా యుండి యున్నాను. సదరు దావా నిమిత్తం నేను అర్డరు 5 రూల్ 20 నోటీసు జారిచేసినప్పటికీ పలుపర్యాయములు బేటాలు చెల్లించియున్నాను. ప్రతివాది సదరు నోటీసును పుచ్చుకొనక కాలయాపన చేయుచూ వచ్చినందున శ్రీ కోర్టు వారి ఎదుట ది.27.02.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరు కావలసిందిగా పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. లేనిచో పరోక్షము నందు తీర్మానించబడును. కావున ప్రతివాది ది.27.02.2025వ తేదీన వ్యక్తిగతంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరుకాగలరు. లేని యెడల, శ్రీ కోర్టువారు పైనంబరు గల దావాను వాదికి అనుకూలంగా తీర్మానించుదురు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి

తిరువూరు,
ది.11.02.2025

ఇట్లు
రాజవరపు శ్రీనివాసరావు, బి.కాం.బియల్.
వాదుల తరపు న్యాయవాది,
తిరువూరు, యన్.టి.ఆర్. జిల్లా,
సెల్: 9440438338.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 43/2022 in O.S. No. 204/2016
(On the file of Prl. S.C.J. Gudivada)

బిట్వీన్ :
కారుమూరి రామిరెడ్డి .... D.Hr.
మరియు
పొనిపిరెడ్డి శ్రీనివాసరావు .... J.Dr.
To,
J.Dr. : పొనిపిరెడ్డి శ్రీనివాసరావు, S/o. సుబ్బారావు, డోర్ నెం. 10-60, అరండల్‌పేట, పామర్రు, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు E.P. 43/2022 in O.S. 204/2016 లో J.Dr. అయిన మీకు వేలం నోటీసు అమలు నిమిత్తం ది. 25-02-2025నకు వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 25-02-2025

మచిలీపట్నం.
ది. 10-2-2025

సిహెచ్.వి.ఫణి కేశవరావు
D.Hr. తరపున న్యాయవాది
మచిలీపట్నం

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 41/2022 in O.S. No. 205/2016
(On the file of Prl. S.C.J. Gudivada)

బిట్వీన్ :
నందిపాటి ఓంకార్‌రెడ్డి .... D.Hr.
మరియు
పొనిపిరెడ్డి శ్రీనివాసరావు .... J.Dr.
To,
J.Dr. : పొనిపిరెడ్డి శ్రీనివాసరావు, S/o. సుబ్బారావు, డోర్ నెం. 10-60, అరండల్‌పేట, పామర్రు, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు E.P. 41/2022 in O.S. 205/2016 లో J.Dr. అయిన మీకు వేలం నోటీసు అమలు నిమిత్తం ది. 25-02-2025నకు వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 25-02-2025

మచిలీపట్నం.
ది. 10-2-2025

సిహెచ్.వి.ఫణి కేశవరావు
D.Hr. తరపున న్యాయవాది
మచిలీపట్నం

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 45/2022 in O.S. No. 206/2016
(On the file of Prl. S.C.J. Gudivada)

బిట్వీన్ :
నందిపాటి పూర్ణచంద్రారెడ్డి .... D.Hr.
మరియు
పొనిపిరెడ్డి శ్రీనివాసరావు .... J.Dr.
To,
J.Dr. : పొనిపిరెడ్డి శ్రీనివాసరావు, S/o. సుబ్బారావు, డోర్ నెం. 10-60, అరండల్‌పేట, పామర్రు, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు E.P. 45/2022 in O.S. 206/2016 లో J.Dr. అయిన మీకు వేలం నోటీసు అమలు నిమిత్తం ది. 25-02-2025నకు వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 25-02-2025

మచిలీపట్నం.
ది. 10-2-2025

సిహెచ్.వి.ఫణి కేశవరావు
D.Hr. తరపున న్యాయవాది
మచిలీపట్నం

స్టైఫండ్ కోసం వెటర్నరీ విద్యార్థుల దీక్షలు

ప్రజాశక్తి-గన్నవరం : స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వెటర్నరీ విద్యార్థులు చేపట్టిన ఆందోళన సోమవారం ఉధృతం చేశారు. ప్రభుత్వం దిగొచ్చి సమస్యలు పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్డులు రిషిత, హైమావతి, అంజి రెడ్డి, విజేంద్ర వర్మ రిలే దీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ యూనియన్ నాయకుడు పునీత్ మాట్లాడుతూ 2013లో స్టైఫండ్ కోసం ఆందోళన చేస్తే 7000 రూపాయలు ఇస్తామని చెప్పారు కానీ 2022 వరకు అమలు చేయలేదన్నారు. మళ్ళీ 22 రోజులు ఆందోళన చేస్తే రూ. 10 వేలు ఇస్తామని అప్పటి మంత్రి అప్పల రాజు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే 13 ఏళ్ళ నుండి స్టైఫండ్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెటర్నరీ విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల మా పోరాటాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. మరో నాయకుడు ధర్మ తేజ మాట్లాడుతూ.. పశువులకు సేవలు చేస్తున్న వైద్యులు అంటే చిన్న చూపు తగదు అన్నారు. విద్యార్థులకు స్టైఫండ్ చాలా అవసరమన్నారు. పాలకులు కొన్నేళ్ళు గా తమని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. పాలకులు స్పందించే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ విద్యార్థులు అంతా పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పశు వైద్య విద్యార్థులు

విద్యుత్ శాఖ తనిఖీల వివరాలు తెలియచేస్తున్న ఈఈ కృష్ణ నాయక్, ఇతర అధికారులు

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీ

- రూ.6,96 లక్షల జరిమానా

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు రూరల్ మండల పరిధి గ్రామాల్లో సోమవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు గహ, వ్యాపార సముదాయాల సర్వీసులు తనిఖీ చేసి అనధికారికంగా అదనపులోడు వాడుతున్న వారి నుంచి రూ.6,96,050 జరిమానా విధించినట్లు ఏపీసీ పి డీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ కష్ణనాయక్ తెలిపారు. విజిలెన్స్ ఈఈ సీహెచ్ వాసు, సిబ్బంది 23 బందాలుగా ఏర్పడి 1841 గహ, వ్యాపార సముదాయాల స ర్వీసులు తనిఖీచేయగా అందులో 267 సర్వీసులు అదనపు లోడు వాడుతున్నట్టు కనుగొని ఆమొత్తం జరిమానా విధించినట్టు తెలిపారు. ఉయ్యూరు డీఈ ఈ హేమకు మార్, చల్లపల్లి డీఈఈ శివనాగేశ్వరరావు, విజిలెన్స్ ఏఈ ఎస్ కె షావలి ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అనధికార అదనపులోడు రెగ్యులరైజ్ చేసుకోవాలని, విద్యుత్ చౌర్యం నేరమని వినియోగదారులకు కష్ణనాయక్ విజ్ఞప్తిచేశారు.

మత్స్యకారుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని సత్రపాలెం గ్రామానికి చెందిన చింతా ఎడుకొండలు ఇటీవల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. పది రోజులుగా జాడ తెలియక కుటుంబ సభ్యులు మనో వేదన అనుభవిస్తున్నారు. సోమవారం జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకష్ణ ఏడుకొండలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, మంత్రి రవీంద్ర, పార్లమెంట్ సభ్యులు బాలశౌరి,ఉన్నతాధికారులతో మాట్లాడారని త్వరలోనే గల్లంతయిన ఏడుకొండలు క్షేమంగా తిరిగి వస్తారని కుటుంబ సభ్యులను బండి రామకృష్ణ ఓదార్చారు. ఏడుకొండలకు నాలుగు అమ్మాయిలు, ఒక అబ్బాయి. ఆడపిల్లలకు వివాహం కాగా కొడుకు వివాహం జరగాల్సి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు జొన్నల సూర్య, బోట్ల నాగబాబు, ఈవన నరసింహ,శాయన శివ,వడ్డిసాయి, గడ్డంరాజు పరామర్శించిన వారిలో ఉన్నారు.

మత్స్యకారుడు ఏడుకొండలు కుటుంబాన్ని పరామర్శిస్తున్న జనసేన నాయకులు బండి రామకృష్ణ

పగడ్బందీగా పదో తరగతి పరీక్షలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పదవ తరగతి పరీక్షలను ప్రగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మార్చి 17 తేదీ నుండి నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు చేయాల్సిన ఏర్పాట్లపై సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గూగుల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 22,341 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షలు నిర్వహణకు 145 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 145 మంది చీఫ్ సూపర్డెంట్లు పది మంది రూట్ ఆఫీసర్లు, 52 సిట్టింగ్ స్కాడ్, ఐదు ప్లైయింగ్ స్క్యాడ్ నియమించామన్నారు. అభిషేకల అధికారులు సంబంధంతో ఏర్పాట్లు పూర్తిచేసి పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ కు అంతరాయం లేకుండా చూడాలని ఏపీ సిపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గూగుల్ కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, డిఇఓ రామారావు ఉన్నారు.

పదో తరగతి పరీక్షలపై సమీక్షిస్తున్న కలెక్టర్ బాలాజీ

నకిలీ విత్తనాల పొలాలు పరిశీలన

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి-చల్లపల్లి : నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతుకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని ఏడిఏ ఎస్.శ్యామల అన్నారు. నకిలీ విత్తనాలతో పంట నష్టపోయిన మొక్కజొన్న పొలాలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి జి. సాయి సింధు తో కలిసి పరిశీలించారు మండల పరిధిలోని నడకుదురు గ్రామ సర్పంచ్ సురేష్ బాబు మండలంలోని నడకుదురు, రాముడు పాలెం, మోపిదేవి మండలం కొత్తపాలెంల లో పదకొండు ఎకరాలలో సాగు చేసిన మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతుతో మాట్లాడి పూర్తి సమాచారం సేకరించారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు అమ్మకం దారుల నుండి బిల్లు తీసుకోవాలని రైతులకు సూచించారు.

పటిష్ట ప్రణాళికతో ఎంఎల్సి ఎన్నికల నిర్వహణ : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో శాసన మండలి పట్టభద్రుల నియోజవర్గ ఎన్నికను విజయ వంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కృష్ణా- గుంటూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి జిల్లాలో నిర్వహించే పోలింగ్ నేపథ్యంలో సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి నోడల్ అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు, నియమ నిబంధనలను పాటిస్తూ పక్కా ప్రణాళికతో లోటు పాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. సాధారణ ఎన్నికలకు వర్తించే నిబంధనలు శాసనమండలి ఎన్నికలకు వర్తిస్తాయన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పూర్తిగా బ్యాలెట్ విధానంలో నిర్వహించే ఎన్నికకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు.నామినేషన్ల స్వీకరణ, లెక్కింపు ప్రక్రియ గుంటూరులో నిర్వహిస్తారని, పోలింగ్ నిర్వహణలో భాగంగా జిల్లాలో నిర్వహించే పోలింగ్కు 77 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల ఎన్నికలకు 63 వేల 114 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని వీరిలో 36,321 మంది పురుషులు 27,789 మంది మహిళలు, నలుగురు ఇతర కేటగిరీకి చెందినవారుగా ఉన్నారన్నారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే పోలింగ్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నోటిఫికేషన్ జారీ తేదీ నుండి ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఆర్డీవోలు జి. బాలసుబ్రమణ్యం, కె.స్వాతి, బిఎస్ హెలా షేరన్, అడిషనల్ ఎస్పీ వి. వి.నాయుడు, నోడల్ ఆఫీసర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-గన్నవరం : అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గన్నవరం శివారు మర్లపాలెంలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఆ గ్రామానికి చెందిన వీరబ్రహ్మం చెక్క పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. అతనికి భార్య ఉంది. అప్పుల బాధ ఎక్కువ అవ్వడంతో దిక్కు తోచని స్థితిలో గడ్డి మందు తాగడంతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళాడు. వెంటనే అతన్ని పిన్నమనేని ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు.. పోలీసుల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం పోట్లపాలెం పంచాయితీ పరిధిలోని కొత్తపూడిలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో మాదిరెడ్డి చిరంజీవి, సుబ్బారా వులకు చెందిన పూరిళ్లు పూర్తిగా దగ్ధం అయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఇంటిలోని సామానంతా అగ్నికి ఆహుతవడంతో కట్టుబట్టలతో మిగిలారు. బాధిత కుటుంబాన్ని మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ బండి రామకష్ణ, టిడిపి నాయకులు మరకాని పరబ్రహ్మం, మాదిరెడ్డి శ్రీనివాస్ గడ్డం రాజు అలాగే వైఎస్సార్సిపి మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ పేర్ని కష్ణమూర్తి(కిట్టు) పరామర్శించారు.

బాలికను మోసం చేసిన వ్యక్తిపై ఫోక్సో కేసు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంకు చెందిన ఓ బాలికను మాయమాటలతో మోసం చేసిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు. బాలికను మదర్థెరిసా కాలనీకి చెందిన ధనికొండ సాంబశివరావు ప్రేమిస్తున్నట్లుగా నమ్మించి మోసం చేశాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి ఫోక్సో కేసు నమోదు చేశారు.

అవయవ దానం

ప్రజాశక్తి-బంటుమిల్లి : తాను చనిపోతూ కూడా పలువురికి ప్రాణదానం చేసిన బుద్ధన కోటేశ్వరరావు (55) నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామానికి చెందిన బుద్ధన కోటేశ్వరరావు ఈనెల 5వ తేదీన బంటుమిల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. కాగా ఆదివారం రాత్రి కోటేశ్వరరావుకు బ్రెయిన్ డెడ్ కు గురయ్యారు. అయితే ఆయన కోరిక మేరకు కుటుంబ సభ్యులు అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు బుద్ధన కోటేశ్వరరావు కు సంబంధించిన హార్ట్, కిడ్నీ, లివర్లను సోమవారం విజయవాడలో ప్రాణదానం చేశారు. ఇలా తను చనిపోతూ కూడా మరి కొంతమందికి అవయవ దానం చేసి ప్రాణాలను నిలబెట్టిన కోటేశ్వరరావు నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచారు. అలాగే బంటుమిల్లి కత్తివెన్ను మండలాలలో పలువురు కోటేశ్వరరావు మతి పట్ల సంతాపం తెలిపారు.

అద్విత స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రాణం నిలబెట్టే ఆసుపత్రులు నిజమైన దేవాలయాలని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కంచికచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్విత స్పెషాలిటీ హాస్పిటల్‌ను సోమవారం ఎమ్మెల్యే సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవడంతో పేదలకు వైద్య సేవలు అందలేదని విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని, ప్రజా సేవలో సాగుతున్న ప్రైవేటు వైద్య సంస్థలకు మద్దతు ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఆధునిక ఆలోచనలతో వైద్య రంగంలో ప్రాముఖ్యత కలిగిన ఆరోగ్యశ్రీని ముందంజలో ఉంచుతామన్నారు. అద్విత హాస్పిటల్ ఏర్పాటు చేసి 24 గంటలు సేవలందించాలనే ఆలోచన అభినందనీయమని హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ కొత్త అశోక్ నాయుడు, డాక్టర్ ఇక్కుర్తి శివ ప్రీతి, సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కొడె ప్రభావేవి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, కూటమి నేతలు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

దివాకర్ వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న బాబూరావు

'కార్మికుల హక్కుల కోసం పోరాడిన దివాకర్'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిపిఎం విజయవాడ మాజీ కార్యదర్శి పి.దివాకర్ 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు సోమవారం నివాళులర్పించారు. పశ్చిమ నగర కార్యదర్శి అధ్వర్యంలో మహంతీపురం ఖాదర్ సెంటర్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. కార్మిక నాయకులుగా సిపిఎం సీనియర్ నాయకులుగా నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన పి.దివాకర్ పోరాట స్ఫూర్తిని నేటితరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పిస్తూ సామాన్యులపై భారాలను వేసే కేంద్ర బడ్జెట్ విధానాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు లౌకిక విధానాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు దివాకర్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్తిబాబు మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల సాధన కోసం వచ్చేవరకు పోరాడిన దివాకర్ అని కొనియాడారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఆదిలక్ష్మి నగర కమిటీ సభ్యులు ఎం.కొండారెడ్డి, పి.రాజు, ఎండి కరిముల్లా, జి.సుబ్బారెడ్డి, జి.బాల దుర్గారావు, ఎస్‌టి భాష, జి.నాగ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులకు సాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్ల సత్యంబాబు అన్నారు. ఆదివారం ఆయన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక సేవా కార్యక్రమంలో మాట్లాడారు. అనంతరం పలువురు నిరుపేదలకు నిత్యావసర సరుకుల నిమిత్తం రూ.3 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, పలు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐఓటితో విస్తృత ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అధునాతన సాంకేతికత అన్నిరంగాల్లోనూ అత్యున్నతమైన ప్రభావం చూపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అధ్యయనం ద్వారా విస్తృతమైన అవకాశాలను అందిపుచ్చుకోవడం తేలిక అవుతుందని ముంబైలోని డాక్టర్ సర్దార్ పాటిల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అకడమిక్స్ అండ్ రీసెర్చ్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.శ్రీనివాసరావు అన్నారు. కె.బి.ఎన్.కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో సోమవారం 'ఐఓటి టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్' అంశంపై కెబిఎన్ కళాశాల సెమినార్ హాల్లో వర్క్‌షాప్ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల తరగతి గదుల్లోని స్మార్ట్ బ్లాక్‌బోర్డుల నుండి పార్కిన్సన్స్ వ్యాధి సంకేతాలను గుర్తించగల వైద్య పరికరాల వరకు ఐఓటి అనుసంధాన వ్యవస్థ అవసరమవుతుందన్నారు. ఐఓటి ద్వారా ప్రపంచం అత్యంత వేగంగా మారుతోందన్నారు. మార్కెట్ అంచనాల ప్రకారం 2025 చివరికి మనదేశంలో ఐఓటి వినియోగం 22 శాతం పెరిగి, 27 బిలియన్ పరికరాలకు ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందన్నారు. సెన్సార్లన్ డివైజ్‌లతో అనుసంధానం చేయడం, వివిధ సెన్సార్ల క్రియాశీలత, క్లౌడ్ ప్లాట్ ఫాం సాఫ్ట్ వేర్‌ను వినియోగించే విధానం గురించి శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఉదాహరణ పూర్వకంగా సమాధానాలు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ టెక్నాలజీ పరంగా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దటానికి వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఆర్.ఉదయ్ కుమార్, అధ్యాపకులు బి.శృతి పాల్గొన్నారు.

సెమినార్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

ఫార్మర్ రిజిస్ట్రీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

రైతులకు కేంద్రం ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట నిర్దిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నామని, 11 అంకెలు ఉండే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు చాలా అవసరమని, ఈ నేపథ్యంలో రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకొని ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని జగ్గయ్యపేట ఏడిఏ సి భవాని తెలిపారు. రైతన్నల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, సేవలు అమలు చేస్తున్నాయని, ఈ పథకాలకు అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేలా ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట ప్రతి రైతుకు నిర్దిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నారని చెప్పారు. జగ్గయ్యపేట సబ్ డివిజన్‌లో రైతు సేవ కేంద్రాలలో ఇప్పటికే అన్నదాతల వివరాలు నమోదుకు ప్రక్రియ మొదలైందని అన్నారు. ఇప్పటికే 254 మంది రైతులు తమ వివరాలను నమోదు చేసుకున్నారని, ఇందుకోసం సొంత భూమి ఉన్న ప్రతి రైతు అర్హుడే అని రైతులు తమ ఆధార్ కార్డు, లింక్ అయిన ఫోన్ నెంబర్, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని రైతు సేవ కేంద్రాల వద్దకు వెళ్లి అక్కడే ఉన్న సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులు సమక్షంలోనే ఈ విశిష్ట సంఖ్య కోసం కంప్యూటర్లో నమోదు చేస్తారని నిర్దేశిత పోర్టల్‌లో రైతు భూమి వివరాలు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వివరాలు నమోదు చేస్తారని ఈ నమోదు పూర్తికాగానే రైతుల మొబైల్ ఫోన్‌కు ఓటిపి వస్తుందని ఓటిపి రైతుసేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి నమోదు ప్రక్రియ పూర్తయితే రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని, ఈ విశిష్ట సంఖ్య ద్వారా అనేక ప్రయోజనాలున్నాయని అన్నారు. ప్రభుత్వ పథకాలు, రాయితీ సహా వ్యవసాయ శాఖ సేవలు పొందటానికి ఈ గుర్తింపు సంఖ్య ఉపయోగపడుతుందని రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టయోటా నూతన ఆవిష్కరణలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

టయోటా కిర్లోస్కర్ మోటార్ వాహనాల అధీకృత డీలర్ ఫ్యూట్ టయోటా తమ విజయవాడ, గొల్లపూడి షోరూమ్‌లో టయోటా 'న్యూ క్యామ్రీ' వాహన శ్రేణిని సోమవారం ఆవిష్కరించింది. ఇది శక్తి ఫలమైన, సమగ్ర పరిధి కలిగిన ప్రీమియం అనిపద్వీ టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ఫీల్ మేనేజర్ చేమన్ శర్మ నవల, ఎండి పద్మీ చంద్ర తెలిపారు. సడన్ టయోటా న్యూ క్యామ్రీలో 2.5 లీటర్, 4 సిలిండర్ ఇంజన్ ఉంటుందని, అది గరిష్ఠంగా 222 బి హెచ్ పి శక్తిని, 221 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి అందిస్తుందన్నారు. టయోటా కొత్త న్యూ క్యామ్రీ లీటర్కు 25 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని పేర్కొంది ఇందులో స్పోర్ట్స్ ఎకో, నార్మల్ అనే మూడు డ్రైవింగ్ మోడ్లు ఉన్నాయి. టయోటా న్యూ క్యామ్రీ 6 కలర్ ఆప్షన్లలో లభిస్తుందని తెలిపారు. లేటెస్ట్ జనరేషన్ మోడల్‌లో అనేక కొత్త ఫీచర్లని ప్రవేశపెట్టిందని వివరించారు. డాష్ బోర్డులో 12.3 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టంతో పాటు అదే సైజులో డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే ఇన్ఫోటైన్మెంట్ సిస్టం ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే కోసం వైర్లెస్ కనెక్టివిటీని కలిగి ఉంటుందన్నారు. అదనంగా ఎలక్ట్రిక్ సన్ రూఫ్ వెంటిలేటెడ్ సీట్లు, బూడు జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, వైర్లెస్ చార్జింగ్ సౌండ్ 9 స్పీకర్లతో ప్రీమియం జేబీఎల్ ఆడియో సిస్టం ఇతర సౌకర్యాలు ఉన్నాయన్నారు. టయోటా న్యూ క్యామ్రీ తన భద్రత ఆఫర్లలో భాగంగా లెవల్ టు అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టం (ఏడిఏఎస్) 10 అంగుళాల డిస్ప్లే 360 డిగ్రీల కెమెరాలు కలిగి ఉంటుంది. టయోటా కంపెనీ ఏడిఏఎస్ ఫీచర్లను లేన్ ట్రేస్ అలర్ట్, లేన్ డిపార్చర్ అలర్ట్, ప్రీ కొలిషన్ అలర్ట్, డైనమిక్ రాడార్ క్రూజ్ కంట్రోల్, ఆటోమేటిక్ హై బీమ్ అసిస్ట్ ఉన్నాయి. కేవలం ఒకే ఒక ఫుల్ లోడెడ్ వేరియంట్ తో లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఇఒ కిరణ్ కుమార్, జిఎం భాను శ్రీనివాస్, కంపెనీ సిబ్బంది, ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 'పరీక్షా పే చర్చ' వీక్షణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న పరీక్షల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం, విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులతో సంభాషించిన 'పరీక్షా పే చర్చ 2025' (పరీక్షల మీద చర్చ 2025) కార్యక్రమం ప్రత్యక్ష ప్రసార ప్రదర్శన సోమవారం నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ, ప్రసాదంపాడులోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఈ ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి భారతదేశంలోని వివిధ పాఠశాలల నుండి 9వ తరగతి, అంతకంటే ఎక్కువ తరగతుల విద్యార్థులతో సంభాషించారు. పరీక్షలకు ముందు ఒత్తిడిని అధిగమించడానికి వారికి ప్రేరణాత్మక చిట్కాలను అందించారు. విద్యార్థులు కూడా చిన్నతనం నుంచే పొదుపు అలవాటు, ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.

సిసి కెమెరాల ఏర్పాటుకు సాయం

ప్రజాశక్తి - తిరువూరు : నేరాలను అరికట్టేందుకు తిరువూరు పట్టణంలో పోలీసులు ఏర్పాటు చేయబోయే సీసీ కెమెరాల ఏర్పాటుకు పట్టణానికి చెందిన ప్రముఖ గోల్డ్ వ్యాపారి కొత్తూరు గంగాధరరావు (గంగబాబు) తన వంతు సాయంగా రూ.లక్ష పోలీసులకు అందజేశారు. ప్రతి ఒక్కరు నేరాలను అరికట్టే దానిలో భాగస్వాములై సిసి కెమెరాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందజేశాయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

వైసిపి మండల అధ్యక్షునిగా కావూరి

ప్రజాశక్తి - గంపలగూడెం: మండల వైసిపి సీనియర్ నాయకులు కావూరి వినయ్ కుమార్ ఆ పార్టీ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవమయ్యారు. సోమవారం సాయంత్రం తోటమూలలో ఉన్న మ్యాంగో యార్డ్‌లో ఆ పార్టీ సర్వసభ్య సమావేశం పూర్వ అధ్యక్షుడు చావా వెంకటేశ్వర అధ్యక్షతన జరిగింది. గ్రామాల నాయకుల అభిప్రాయాలు మేరకు కావూరు వినయ్ కుమార్ ను మండల అధ్యక్షునిగా ఏకగ్రీవం చేస్తున్నట్లు స్వామిదాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు కోట శామ్యూల్, మాజీ ఎంపీపీ కోట దాసు, సీనియర్ నాయకుల పాల్గొన్నారు.

చనమోలు 93వ జయంతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి స్వర్గీయ చనమోలు వెంకట్రావు 93వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్, చిలుకూరు గ్రామ సర్పంచి గొంది సురేష్ , పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పి పోతురాజు ఏసుదాస్, కాంగ్రెస్ నాయకులు, చనమోలు అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మైలవరం నుండి 5 సార్లు శాసనసభ్యునిగా, పలుమార్లు మంత్రిగా ప్రాతినిధ్యం వహించి ఈ ప్రాంతానికి, కృష్ణా జిల్లా, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లటంలో చనమోలు పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతురాజు ఏసుదాస్, చిలుకూరు గ్రామ సర్పంచి గొంది సురేష్, అక్కల ప్రసాద్,చెరుకు ఆనందరావు,పోతురాజు థామస్ పాల్ మరియు బాణావత్ హేమనాయక్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఫంక్షన్ హాల్లో జగ్గయ్యపేట మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సత్యంబాబు అధ్యక్షతన ఆదివారం రాత్రి జరిగింది. జగ్గయ్యపేట మండల నూతన ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం మహోత్సవానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు. మండలం అధ్యక్షులుగా బండారు రవి, సెక్రెటరీ సగ్గల పురుషోత్తం, ట్రెజరర్ కంభంపాటి మోహన్‌ను ఎంఎల్ఏ సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్న రామ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
5
మంగళవారం 11 ఫిబ్రవరి 2025

2016లో సాగర సంగమం వద్ద ప్రతిష్టించిన కృష్ణవేణమ్మ విగ్రహం

ప్రస్తుతం కనుమరుగైన కష్ణవేణమ్మ విగ్రహం

కళావిహీనంగా పవిత్ర సంగమం

- సాగర తీరం వద్ద కనుమరుగైన కృష్ణవేణమ్మ విగ్రహం

ప్రజాశక్తి-కోడూరు : గతంలో పవిత్ర సంగమంగా విరాజిల్లిన హంసలదీవి కృష్ణ సాగర సంగమ క్షేత్రం కొన్ని సంవత్సరాలుగా అభివద్ధికి నోచుకోపోవడంతో శిధిల సంఘమంలా మారింది. పవిత్ర సంగమం వద్దకు ఎవరూ వెళ్లకుండా అధికారులు భద్రత పేరుతో ఆంక్షలు విధించడంతో ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. 2005వ సంవత్సరంలో పంచాయతీరాజ్ శాఖ నిధులతో సంగమ ప్రదేశంలో నిర్మించిన రెండు అంతస్థుల భవనం శిథిలావస్థకు చేరింది. వివిధ దేవతా విగ్రహాలు, పగుళ్ళు వచ్చి కుప్పకులాయి. కష్ణమ్మ పాదాలు వద్ద ప్రతిష్టించిన కష్ణవేణమ్మ విగ్రహం కను మరుగైనా (అసలు కనిపించకపోయినా) అధికారులు పట్టించుకోలేదు. ఫిబ్రవరి 12వ తేదీన మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు సంగమ ప్రదేశంలో స్నానమాచరించేందుకు హంసలదీవి రానున్నారు. కానీ అధికారులు మాత్రం భద్రత పేరుతో పవిత్ర సంగమాన్ని అనుమతించమని చెప్పడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పవిత్ర సంగమ విశిష్టతను కాపాడేందుకు భక్తుల మనోభావాలను గౌరవిస్తూ జల్లు స్థానాలైనా ఏర్పాటు చేయాలని భక్తులు ముక్తకంఠంతో కోరుచున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం గ్రేడ్ -1 మరియు గ్రేడ్ -6పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక ఏకగ్రీవమయ్యింది. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సంఘ ఎన్నిక నిర్వహించారు.జె.రాధాకష్ణన్-అధ్యక్షుడుగా (చిన్నాపురం పంచాయతీ కార్యదర్శి) కె. కోటేశ్వరరావు -ప్రధాన కార్యదర్శిగా (గారాలదిబ్బ)జె. రవిశంకర్-ఉపాధ్యక్షుడుగా (మేకవానిపాలెం)బి. వి సుబ్బారావు -కార్యనిర్వాహక అధ్యక్షుడుగా (ఎస్. ఎన్. గొల్లపాలెం)బి.అనీల్ కుమార్ -కోశాధికారిగా (మంగినపూడి) వై. సాయిఫణింద్ర కుమార్ సంయుక్త కార్యదర్శిగా (చిన్నపురం -2 సచివాలయం)ఎ. దివ్య సంయుక్త కార్యదర్శిగా (పోతిరెడ్డిపాలెం)వి. అశోక్-సహ సంయుక్త కార్యదర్శిగా (కోన సచివాలయం)టి.దేవేంద్రకుమార్, సహ సంయుక్త కార్యదర్శిగా (కరాగ్రహారం సచివాలయం)వి. మాధవి సహ సంయుక్త కార్యదర్శిగా (చిన్నాపురం -1 సచివాలయం)కె. దినేష్ తేజ ప్రచార కార్యదర్శిలు గా ఎన్నికయ్యారు. ఈఓపిఆర్‌డి బాలకష్ణరావు ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. ఎంపీడీఓ సీహెచ్. వెంకటేష్,డి ఎల్‌పిఓ సీతారామయ్యలు నూతనంగా ఎన్నికైన సంఘ బాధ్యులను అభినందించారు. ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

మొక్కుబడి తీర్చుకునేందుకు వెళుతు న్న భక్తులు

వీరమ్మ తిరునాళ్లకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరునాళ్లకు పెద్దయెత్తున భక్తులు తరలివస్తున్నారు. తిరునాళ్లలో మూడవ రోజైన సోమవారం వేకువజాము నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి కన్పించింది. చీర సారె, పసుపుకుంకుమలు, గొర్రెపొట్టేళ్లతో డప్పువాయిద్యాల నడుమ తరలివచ్చి, ఆలయ ప్రాంగణంలో పాలపొంగళ్లు తయారుచేసి అమ్మవారికి సమర్పించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. ఉదయం నుంచి క్యూలైన్లలో నిలుచుని అమ్మవారిని దర్శించుకున్నా రు. తిరునాళ్లకు వచ్చిన భక్తులకు పలు సంస్థలు, వ్యక్తులు ప్రసాదం పంపిణీ చేశారు.

పిల్లల సంరక్షణకు పాటుపడాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పిల్లల రక్షణ, సంరక్షణ ప్రతి ఒక్కరు పైన ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.స్థానిక కలెక్టరేట్ చాంబర్లో సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకష్ణయ్య అధ్యక్షతన డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. సాంఘిక సంక్షేమ, ట్రైబల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు సభ్యులుగా ఉన్న ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బాలల రక్షణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మండల గ్రామస్థాయిలోనూ పిల్లల రక్షణ కమిటీలు ఏర్పాటుచేసి వారి అభివద్ధికి కషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిఇఓ పిఐజే రామారావు ,డిసిపిఓ మనీషా, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పణి ధూర్జటి, సిపిఓ గణేష్ కష్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఉన్నారు.

తడి,పొడి చెత్త సేకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు జేమ్స్ పేట నందు సోమవారం హరితరాయబరులతో కలిసి తడిచెత్త పొడిచెత్త విడివిడిగా సేకరించినట్లు కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తెలిపారు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సక్రమంగా సేకరించాలని కార్యదర్శి పారిశుద్ధ్య కార్మికులకు తెలిపి వారి వెంట పర్యవేక్షించారు. సంత రోడ్ లోని ఇంటింటికి వెళ్లి ఈ ప్రక్రియను నిర్వహించారు.

క్రీడాకారిణి గాయత్రికి మంత్రి అభినందనలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జాతీయ క్రీడలు స్విమ్మింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల నాగిడి గాయత్రీని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ లు అభినందించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జనవరి 28 నుంచి ఈనెల 14 వరకు జరుగుతున్న 38 వ జాతీయ స్థాయి క్రీడలలో జిల్లాకు చెందిన నాగాయలంక గ్రామ వాసి నాగిడి గాయత్రి స్విమ్మింగ్ మహిళల విభాగంలో అసమాన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం సాధించడం పట్ల వారు ప్రత్యేకంగా అభినందించారు.అంతే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాదించగల నైపుణ్యం ఉందని కొనియాడినారు. గాయత్రి కుటుంబ సభ్యులు జలక్రీడల పై ఉన్న ఆసక్తిని, మక్కువను అభినందించి పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. 2018లో మచిలీపట్నంలో వాటర్ స్పోర్ట్స్ నిర్వహణ సమయంలో అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. కానీ, గత ఐదేళ్లు రాష్ట్రంలో క్రీడా రంగం నిర్లక్ష్యానికి గురైందని, అయినప్పటికీ గాయత్రి లాంటి వారిని చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఒక్కరే కాకుండా వారి కుటుంబం నలుగురు పథకాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు అవసరమైన శిక్షణకు ప్రభుత్వం నుండి సహకారం అందిస్తానని రవీంద్ర స్పష్టం చేశారు. జర్మనీలో శిక్షణ తీసుకోవాలనుకున్న గాయత్రి కోరికను ముఖ్యమంత్రి దష్టిలో పెట్టి అవసరమైన మేరకు స్పాన్సర్లను ఏర్పాటు చేస్తానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కే ఝూన్సీ లక్ష్మీ పాల్గొన్నారు.

క్రీడాకారిణి గాయత్రిని అభినందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్తలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతహే సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం మచిలీపట్నం రూరల్ ఎస్ఎన్ గొల్లపాలెం, అరిశేపల్లి గ్రామాలలో విస్తతంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రజలకు ఎటువంటి వ్యాధులు సంక్రమించవన్నారు. పొడి తడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వేర్వేరు డస్ట్ బిన్ లో వేయడం వల్ల వాటిని గార్బేజిలో సులువుగా వేరు చేయవచ్చునన్నారు. సేకరించిన చెత్తను సమీపంలోని చెత్త నుండి సంపద తయారీ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) కేంద్రాలకు తరలించి అక్కడ కంపోస్ట్ ఎరువు తయారీతో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు నన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకుండా నిర్దేశించిన ప్రాంతాల్లోనే వేసి నగరపాలక సిబ్బందికి సహకరించాలని అన్నారు.

పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ ఎన్నికల వ్యయ నియంత్రణ బందాలను ఆదేశించారు. కష్ణా- గుంటూరు శాసనమండలి పట్టభద్రుల ఎన్నిక నేపథ్యంలో జిల్లాలో నిర్వహించే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ (మీకోసం) గ్రీవెన్స్ హాలులో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సీ టీమ్స్ (ఎస్ఎస్ టి), వీడియో సర్వేలెన్స్ టీమ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందన్నారు. ఎం.సి.సి లో ఎఫ్.ఎస్.టి, వి.ఎస్.టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదికలను నిర్దేశించిన ప్రొఫార్మాలో నమోదు చేయాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను, నియమావళిని క్షుణంగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జి.పి.ఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు సహాయ రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ వై. సూర్య భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కోలాట నృత్యం

కోలాటం వేస్తున్న మహిళలు,

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక పాత గన్నవరం లోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవ స్థానంలో సోమ వారం మహిళలు నిర్వహించిన కోలాటం నత్యం కన్నుల పండువగా సాగింది. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వార్షిక కల్యాణ మహెూత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీలక్ష్మీతిరుపమ్మను పెండ్లి కుమారైగా అలంకరించారు. అనంతరం శ్రీలక్ష్మీతిరుపతమ్మ మాత మండలి బందంచే జరుగుతున్న మండల దీక్ష పారాయణం ముగింపు సందర్భంగా కలశ ఉద్వాసన పలికారు. పెండ్లి కుమారై అలంకరణలో ఉన్న అమ్మవారిని ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి దర్శించుకుని పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మాత మండలి సభ్యులచే కోలాట ప్రదర్శన జరిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, పలువురు కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, పరిసరా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

106 టైర్ల భారీ వాహనం

ప్రజాశక్తి-గన్నవరం : తమిళనాడు నుంచి మధ్యప్రదేశ్ వెళ్తున్న 106 చక్రాలు గల భారీ వాహనం చిన్నావుటపల్లి బీ ఆర్వో వద్ద వ్యతిరేక దిశలో రావడంతో ఇబ్బందులు తలెత్తాయి. బీఆర్వో వద్ద సరైన మార్గ సూచికలు లేకపోవడంతో వాహనాన్ని డ్రైవర్ రాంగ్ రూటులోకి తీసుకువెళ్ళాడు. దీనితో ఆ వాహనాన్ని అనుసరిస్తూ వచ్చిన బ్రేక్ ఇన్స్పెక్టర్ దానిని సరైన దారికి మళ్ళించారు. ఈ వాహనం ఇక వంతెనకు సంబంధించిన భారీ, ఎత్తయిన గడ్డర్ ను తీసుకు వెళ్తోంది.

టెన్త్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : వైభవ్ జువెలరీస్ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో యుటిఎఫ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను సోమవారం విసన్నపేట మండలం నరసాపురం గ్రామం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 94 మంది విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించాలని సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎ.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలు అందించిన దాతలు నాగేశ్వరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎమ్‌బి డి.శ్యామల, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు గిరిధర్ ఇతర యుటిఎఫ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ చొరవతో గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి - బోనకల్ వెళ్లే రహదారిలో వత్సవాయి చెరువు వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సమీపంలో గుంతలు పడి ప్రమాదపరితంగా మారింది. స్థానిక ఎస్ఐ ఉమామహేశ్వరరావు చొరవతో గుంతల్లి పూడ్చించారు. రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి తెలంగాణ రాష్ట్రం సరిహద్దులో ఉండటంతో ఖమ్మం జిల్లా సరిహద్దున నిత్యం రహదారి గుండా వాహనాలు నడుస్తున్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు భద్రాచలం, వైజాగ్ ప్రాంతాల నుండి బొగ్గు, సిమెంటు లోడ్ చేసుకొని జగ్గయ్యపేటకు వస్తుంటాయి. జగ్గయ్యపేట నుండి సిమెంటు లోడ్ చేసుకొని పై ప్రాంతాలకు వెళ్తుంటాయి. ఈ గుంతల్ని చూసి స్థానిక ఎస్ఐ ఉమామహేశ్వరరావు సొంత ఖర్చులతో గుంతలు పూడ్చించారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని మద్దుల పర్వ ఏపీ మోడల్ స్కూల్లో, డాక్టర్ సందేశ్, రాఘవాపురం జడ్పీ హైస్కూల్లో మండల అభివృద్ధి అధికారి (ఎండిఒ), హైస్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని మొత్తం '7092' మంది పిల్లలకుగానూ, సోమవారం '6964' మంది పిల్లలకు, నులిపురుగుల నివారణ (ఆల్బండాజోలు)మాత్రలు మింగించినట్లు డాక్టర్ సందేశ్ తెలిపారు. **తిరువూరు :** చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలల్లో 2244 మంది చిన్నారులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేసినట్లు వైద్య అధికారి కె. పూజిత తెలిపారు. మండలంలోని 30 ప్రభుత్వ పాఠశాలలో 26 అంగన్వాడి కేంద్రాల్లో 2,359 మంది విద్యార్థులకుగాను 2244 మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందజేసినట్లు ఆమె తెలి పారు. మిగిలిన బాలలకు ఈనెల 17న ఆల్బెండ జోల్ టాబ్లెట్స్ పంపిణీ చేయనున్నట్లు పూజిత పేర్కొన్నారు. హెల్త్ సూపర్వైజర్ పి.మధుసూదన్ రెడ్డి పర్యవేక్షించారు.

రెడ్డిగూడెంలో విద్యార్థులకు మందులు వేస్తున్న దృశ్యం

హత్యకేసులో న్యాయం కోసం మృతుని బంధువుల ఆందోళన

ప్రజాశక్తి - మైలవరం : కడియం శ్రీనివాసరావును హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ మృతుని బంధువులు సోమవారం విజయవాడ - చత్తీస్‌ఘడ్ జాతీయ రహదారిపై మైలవరం ప్రభుత్వాసుపత్రి వద్ద ఆందోళన చేశారు. మైలవరం మండలం మురుసుమల్లి శివారు ములకలపెంటకు చెందిన కడియం శ్రీనివాసరావు శనివారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం విధితమే. పొలానికి సంబంధించి శ్రీనివాసరావుకు మరుసుమల్లి గ్రామానికి చెందిన చల్లా సుబ్బారావుకు గొడవలు జరుగుతున్నాయి. శ్రీనివాసరావు ఒంటిపైన గాయాలుండటంతో శ్రీనివాసరావు కుమారుడు తన తండ్రిని సుబ్బారావు హత్య చేశాడని ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఫిర్యాదు చేసి మూడు రోజులైనా పోలీసులు సుబ్బారావును తప్పిస్తున్నారని, అధికార పార్టీకి చెందిన నాయకుడు కావడంతో పోలీసులు సహకరిస్తున్నారని తమకు న్యాయం చేయాలని వెంటనే సుబ్బారావును అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. ట్రాఫిక్ ఆగిపోవడంతో సంఘటన స్థలాన్ని చేరుకున్న సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ కె.సుధాకర్ ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. ఆందోళన కారులకు, పోలీసులకు వాగ్వాదం జరగడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎస్ఐ కె.సుధాకర్ ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించారు.

ఆందోళన కారులతో మాట్లాడుతున్న సిఐ చంద్రశేఖర్

రోడ్డుపై ఆందోళన చేస్తున్న మృతుని బంధువులు

దోషులను కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందిగామ : పరిటాల ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో అత్యాచారానికి గురైన విద్యార్థినికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నందిగామ సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం చేసిన వాగ్దానాలు వాస్తవాల్లోకి రావడం లేదని, దాని నిదర్శనమే మహిళలపై జరుగు వరుస అత్యాచారాలని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయినప్పటికీ మహిళల హక్కులకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. ఇటీవల కాలంలోనే జరుగు అత్యాచారాలు కేవలం పత్రికా ప్రకటన వరకే ప్రజాప్రతినిధులు స్పందిస్తున్నారు గానీ బాధితులకు న్యాయం చేయడంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించినందుకు కొత్త చట్టాలను ఏర్పాటు చేయాలని ఇంకొకసారి ఎవరైనా మహిళలపై అత్యాచారం చేయాలన్న ఆలోచన కూడా రాకూడదనేట్టుగా శిక్షను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్.జాహిదా, నాయకులు ప్రేమ్ కుమార్, గోపి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ విధానంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయా లని, వివిధ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఔట్సోర్సింగ్ ఫార్మసిస్టుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు కటారపు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నందిగామలో విలేకరులతో మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతక ల్పించి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్గ సమా వేశంలో ఆప్కాసు విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, అయితే ఆప్కాస్ విధానం కంటే మెరుగైన విధానాన్ని తీసుకువచ్చి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేయాలని, కీలక శాఖలలో పనిచేస్తున్న మూడు లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్స్ రేడియో గ్రాఫర్స్ కూడా అవుట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారు. వీరు గ్రేడ్ 2 ఉద్యోగులు వీరిని కూడా అవుట్సోర్సింగ్ విధానంలో తీసుకున్నారు వీరిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలని మనవి చేసుకుంటూ అధికారాలను ఆయా శాఖలకు అప్పజెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రైవేటు ఏజెన్సీలకు అప్ప చెప్పకుండా గవర్నమెంట్ డైరెక్టుగా తీసుకుని అకౌంట్లో జీతభత్యాలు వేసే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నూతన హెస్ఆర్ పాలసీ తీసుకువచ్చి అందరికీ ఉద్యోగ భరోసా కల్పిం చాలని కోరారు. ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి డైరెక్ట్‌గా రెగ్యులర్ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయాలని, ఈ విధానాన్ని తీసుకొచ్చింది చంద్రబాబే అన్నారు. కాబట్టే ముఖ్యమంత్రి చంద్రబాబే ఈ వ్యవస్థకు సమాప్తం పలికి మెరుగైన హెస్ఆర్ పాలసీ తీసుకురావాలని డిమాండ్ చేశారు.

గంజాయి నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు : గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. తిరువూరు పశువుల సంత సమీపంలో ఆంధ్రా, తెలంగాణ బోర్డర్ చెక్ పోస్టు వద్ద ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా తెలంగాణా నుండి రెండు బైకులపై వస్తున్న ముగ్గురు యువకులను తనిఖీ చేశారు. సతుపల్లి మండలం రేజర్లకు చెందిన జుంజునూరి సింహాద్రి, తిరువూరు చింతలకాలనీకి చెందిన చావల తమ్మిరాజు, తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మద్దిరాల లోకేష్‌ను తనిఖీ చేయగా 250 గంజాయితో పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదుచేసి తిరువూరు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈ నెల 21 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ వెల్లడించారు. ముగ్గురుపై రౌడీ షీట్ ఓపెన్ చేశామని, తిరువూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలంలో విద్యుత్ వినియోగదారుల గహాలు, వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందుకు సంబంధించి 324 సర్వీసులకు అదనపులోడు 414 కిలో వాట్ మొత్తానికి 8,28,000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. విద్యుత్ తనిఖీలలో విజిలెన్స్ ఎస్ ఈ బి. విజయ కష్ణ, ఈఈ విజయ కుమారిల ఆధ్వర్యంలో అధికారులు 42 బందాలుగా ఏర్పడి 2542 గహ సర్వీసులు, 450 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేశారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే 9440812362., 9440812363, 8331014951 నంబర్లలో సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణా చర్యల మీద కొన్ని సూచనలు చేశారు. విజిలెన్స్ తనిఖీలలో విజయవాడ రూరల్ ఈఈ ఎం. వసంతరావు, ఇబ్రహీంపట్నం డిఈఈ కె.వై. కొండలరావు, కంచికచర్ల ఏఈ బి. దిబ్బయ్య, విజయవాడ రూరల్ డివిజన్ పరిధిలోని డిఈఈలు, ఏఈలు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - మైలవరం : కారు బైకును ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మైలవరం మండలం చంద్రాల, నూజివీడు నియోజక వర్గం సరిహద్దు వద్ద జరిగింది. వివరాల ప్రకారం మైలవరం మండలం గణపవరం గ్రామానికి చెందిన ఓర్సు వెంకటేశ్వరరావు, కొంచెం వెంకటరావులు ద్విచక్ర వాహనంపై నూజివీడు వెళుతున్నారు. నూజివీడు నుంచి వస్తున్న కారు చంద్రాల గ్రామం దాటిన తర్వాత ఎన్ఎస్‌పి కాలువ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో వెంకటేశ్వరరావు, వెంకటరావుకు కాళ్లు చేతులు విరిగాయి. తలకు తీవ్ర గాయమైంది. వీరు ఇరువురిని నూజివీడు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమం గా ఉండటంతో విజయవాడ తరలించినట్లు సమాచారం.

వేలం వాయిదా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలం, ముక్త్యాల గ్రామంలో గల శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా 24 నుండి 28 వరకు లడ్డు, పటికబెల్లం ప్రసాదం విక్రయం చేసుకొను లైసెన్సుకు సోమవారం ఉదయం 11 గంటల దేవస్థాన ప్రాంగణంలో దేవదాయ శాఖ, నందిగామ డివిజన్, తనిఖీదారు జి.పవన్ కళ్యాణ్, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ప్రతినిధి పి.రామ్ ప్రసాద్ సమక్షంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించగా ధరావత్తు చెల్లించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

ఆరోగ్యకర జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం : కలెక్టర్ బాలాజీ

నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రక్తహీనతకు, అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యకర జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు."జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం"(డివార్మింగ్ డే) సందర్భంగా సోమవారం నగరంలోని పోర్ట్ రోడ్ లోని ప్రభుత్వ రాంజీ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షల 49వేలకు పైగా పిల్లలకు ఉచిత నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో ఉన్న 1నుంచి 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని సంబంధిత అధికారులు సూచించారు. వైద్య ఆరోగ్య, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించాలని ఈ కార్యక్రమం సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, డిప్యూటీ డిఇఓ బి. శేఖర్ సింగ్, ఎంఈఓ లు వైయస్ఆర్కే గురు ప్రసాద్, ఎంవి ఎస్ డి ప్రసాద్, పాఠశాల హెచ్ఎం పద్మావతి ఉన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** బాపులపాడు మండలం వీరవల్లి శాలివాహన కాలనీ, మెయిన్ సెంటర్ , ఆర్ పి హెచ్ కాలనీ , నారాయణపురం ఎంపీపీ స్కూల్ జడ్పీ హైస్కూల్‌ల్లఓ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వైద్యో ఆరోగ్య శాఖ, సచివాలయం ఎఎన్ ఎం, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు కలిసి పలు పాఠశాల విద్యార్థులకు అల్బెండ జోల్ మాత్రలు వేశారు. గ్రామ సర్పంచ్ పిల్లా అనితా రామరావు, వీరవల్లి వైద్యాధికారులు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రణయ్ సాగర్ , గుండపనేని ఉమావరప్రసాద్, ఉపసర్పంచ్ లంక అజయ్, ఎంపిటీసీ అమతపల్లి సూర్యానారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి టి.సాయి ప్రసన్న ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు (ఆల్బెండజోల్) నులిపురుగుల నివారణ మందు సోమవారం వేశారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థులకు ఈనెల 17వ తేదీన వేస్తామని సాయి ప్రసన్న తెలిపారు. సి హెచ్ ఓ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ అనిల్ కుమార్ ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం 147మంది బాలబాలికలకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఎఎన్ యం రమాదేవి వారి బృందం నులుపురుగు ట్యాబ్లెట్లు అందజేశారు. ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉయ్యూరు :** కాటూరు జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీఎస్వి శేషగిరిరావు పాల్గొని విద్యార్థులకు నులిపురు గుల నివారణ మందులు వేసి ప్రారంభించారు. ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని కపిలేశ్వ రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో, ప్రాథమిక పాఠశాలలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మెరుగ బాలాజీ, డాక్టర్ అఖిల, సూపర్వైజర్స్ బొల్లా వెంకటేశ్వర్లు, కష్ణమోహన్, పీహెచ్ఎం ఝాన్సీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలంలో...

లక్ష్మణరావు గెలుపు కోసం టీషర్టులతో ప్రదర్శన చేస్తున్న ఆటోనగర్ వర్కర్లు

కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం టీషర్టుల ప్రదర్శన

ప్రజాశక్తి - గుడివాడ : గుంటూరులో కేఎస్ లక్ష్మణరావు నామినేషన్ కోసం సోమవారం ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆటోనగర్ గుడివాడ ఆధ్వర్యంలో 41మంది 'కేఎస్ లక్ష్మణ్‌రావుకి ఓటు వేసి గెలిపించండి' అనే టీషర్టులతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు, నాయ కులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఎస్ఎమ్ మొహిద్దిన్ భాష, రాజ బోయిన వీర్రాజు, రెడ్డి నాగరాజు, కల్వకుంట నాగరాజు, ఆర్ జోజిరాజు, మదిరి శ్యాం కుమార్ హాజరయ్యారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని పాలేటి ఒడ్డున గల శివ పంచాయతన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణానికి యాత్రి కులు కొత్తమాసు రామారావు ఆలయ కమిటీ సభ్యులకు రూ.11,116లు విరాళంగా అందజేశారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరానికి చెందిన పాల కుమారి సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందజేశారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : పేదలకు ఇళ్ళస్థలాలు ఇళ్ళ నిర్మాణాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ గుడివాడ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పట్టణ పేదలకు సెంటు, గ్రామీణ ప్రాంతాలలో సెంటున్నర ఇళ్ళ పట్టాలు ఇచ్చారని, అందులో ఇప్పటి వరకు ఇళ్ళు చూపలేదన్నారు. నేడు టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఒక సెంటు ఉన్నవారికి రెండు సెంట్లు, ఒకటిన్నర సెంటు ఉన్నవారికి 3సెంట్లు ఇవ్వాలని, గృహ నిర్మాణానికి రూ.5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తాశీల్ధార్ వాసిరెడ్డి రామకోటేశ్వ రరావుకు వినతిప్రతాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహకార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, ఏఐటియుసి నాయకులు జి.నాగశేషు, పి.రంగారావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి ప్రతి రోజు వార్డులలో పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ధనియాలపేటలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజుతో కలసి ఎమ్మెల్యే వార్డులోని ప్రతి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సమస్యల పరిష్కారానికి నాంది పలికామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టే దిశగా కషి చేస్తున్నామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా కషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి-మోపిదేవి : కే కొత్తపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ చందన సుబ్బారావును సోమ వారం మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ సింహాద్రి రమేష్‌బాబు పరామర్శించారు. చందన సుబ్బారావు తల్లి ఆదిమ్మ (94) గత కొద్ది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ బాబు కే కొత్తపాలెం గ్రామంలోని సుబ్బారావు గహం వద్ద పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆదిమ్మ చిత్రప టానికి రమేష్ బాబు నివాళులు అర్పించారు. వివిధ హోదాలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పది'లో మంచి ఫలితాలే లక్ష్యంగా చదవాలి

- జిల్లా బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమేష్

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులు భవిష్యత్తుపై మంచి ప్రేరణ కలిగి ఉండాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి రమేష్ విద్యార్థులకు సూచించారు. గన్నవరం లో 10వ తరగతి హాస్టల్ విద్యార్థులకు, బీసీ సంక్షేమ అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపసంచాలకుడు రమేష్ ముఖ్య అతిథిగా హాజరైన, ప్రేరణ తరగతులను మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 10వ తరగతిలో విద్యార్థులు మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు బీసీ వసతి గహాల్లో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవమైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, స్నాక్స్ ఆల్ ఇన్ వన్ లాంటి స్టడీ మెటీరియల్స్‌ను, విద్యార్థులకు క్రమం తప్పకుండా అందిస్తున్నామన్నారు. హాస్టల్‌లో ఉండే విద్యార్థుల కోసం, ప్రత్యేక స్టడీ హావర్స్ ,ప్రత్యేక ట్యుటర్స్‌లను నియమించి అనుభవం గల నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీవితంలో మంచి భవిష్యత్‌కు పదవ తరగతి కీలకం అన్నారు. హాస్టల్‌లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్‌లు ,ఉదయం నిద్ర లేపి చదివించాలని, పరీక్షల సమయంలో విద్యార్థులను క్రమశిక్షణ గా ఉండేలా వార్డెన్‌లు బాధ్యత తీసుకోవాలన్నారు. 10వ తరగతిలో నూరు శాతం ఫలితాల లక్ష్యంగా విద్యార్థులు, వార్డెన్ లు పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఏ బి సి డబ్ల్యూ గురవమ్మ, డివిజన్ లోని వార్డెన్లో విద్యార్థులు పాల్గొన్నారు

హాస్టల్ వార్డెన్‌లను ప్రశ్నిస్తున్న రమేష్

ప్రజల దాహార్తి తీర్చటంలో ప్రభుత్వం విఫలం : విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చటంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈప్రభుత్వం వచ్చిన 8 నెలలకాలంలో నియోజకవర్గంలో కొత్తగా ఏ ఒక్క అభివద్ధి పని చేపట్టకపోగా.. గత ప్రభుత్వం ప్రారంభించిన పనులను సైతం కక్షపూరితంగా నిలిపివేయటం బాధాకరమన్నారు. దీంతో ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. 58వ డివిజన్ పరిధి వై.వి.ఎస్టేట్ లో నిలిచిపోయిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులే ఇందుకు నిదర్శనమని మల్లాది విష్ణు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల మేరకు వై.వి.ఎస్టేట్ నుంచి ఇందిరానాయక్ నగర్ వరకు పరిసర ప్రాంతాల ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకోగా.. ఫిబ్రవరి 9, 2023న భూమిపూజ చేసుకున్నట్లు గుర్తుచేశారు. రూ. 4.16 కోట్లతో(రూ. 3.30 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు., రూ. 86.49 లక్షల వీఎంసీ సాధారణ నిధులు) 1,500 కెఎల్‌త రిజర్వాయర్ నిర్మాణానికి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక ప్రజలతో కలిసి ఆనాడు శంకుస్థాపన చేసుకోగా పనులు చివరి దశలో ఉన్నట్లు చెప్పారు. అలాగే రూ.3.61 కోట్ల 15 వ ఆర్థిక సంఘం నిధులతో నీటి సరఫరా పంపింగ్ మెయిన్ లైన్ పనులు కూడా అప్పటికే పూర్తి చేసుకోగా.. శివారు ప్రాంతాలలోని చివరి ఇంటి వరకు దాదాపు 20 వేల కుటుంబాలకు తాగునీరు అందించటమే లక్ష్యంగా ముందుకు వెళ్ళటం జరిగిందని చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందేమోనన్న దుగ్ధతో పనులు నిలిపివేసిందని మండిపడ్డారు. రానున్నది వేసవి కాలం కావడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అక్కడి ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారని.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి గడప గడపకు తాగునీరు అందేదని ఆయన తెలియజేశారు.

సౌత్‌జోన్ హ్యాండ్ బాల్ పోటీలకు కెబిఎన్ విద్యార్థినులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తమిళనాడు, సేలంలోని పెరియార్ యూనివర్సిటీలో త్వరలో జరుగబోయే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు తమ కళాశాల విద్యార్థినుల బృందం కృష్ణ యూనివర్సిటీ తరఫున ఎంపికైందని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల హ్యాండ్‌బాల్ పోటీల్లో తమ కళాశాల జట్టు విశేష ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ జట్టులో పాల్గొన్న తమ విద్యార్థినులు బి.లోకేశ్వరి, వి.సుప్రియ, సిహెచ్.ద్వారకేశ్వరి, టి.అరుణ నాగదుర్గ, బి.సత్య, జి.మానస, ఎస్‌కె.నాగూర్, బి.సోత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడా కారులను కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అభినందించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : గత ఏడాది న్యూజీ లాండ్‌లో జరిగిన ప్రపంచ ఓషియానిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసి బంగారు పతకాన్ని సాధించిన మంగళగిరికి చెందిన మాత్రపు జెస్సీ రాజ్‌ను తిరువూరు పట్టణానికి చెందిన రచయిత ఎం.రాంప్రదీప్ సోమవారం శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఇటీవల తాను రచించిన విస్మృత మహనీయులు పుస్తకాన్ని రాం ప్రదీప్ ఆమెకు బహుకరించారు. జెస్సీ కేవలం 13 ఏళ్ల వయసులోనే దేశంలోనే నెంబర్ 1 స్కేటర్‌గా గుర్తింపు పొందటం అభినంద నీయమన్నారు. ఇటీవల ఆమెకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌ను భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. ఇప్పటి వరకు ఆమె స్కేటింగ్ లో 50 పతకాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సాధించారని చెప్పారు.

సహిత విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో నీతియోగ్ లో భాగంగా జిల్లా నుండి ఎంపిక కాబడిన రెండు మండలాల్లో ఒకటైన ఇబ్రహీం పట్నం మండలంలో ఫిబ్రవరి 10 నుండి 12 వరకు మూడు రోజులు పాటు సహిత విద్యపై మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలోని 106 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం గుంటుపల్లి డాన్ బాస్కోలో ప్రారంభించారు. ఆస్పిరేషన్ బ్లాక్ అయిన ఇబ్రహీంపట్నంలో వికలాంగ విద్యార్థులకు నూరు శాతం ఆర్థిక సహాయ సహకారాలు, స్కాలర్‌షిప్లు ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు అందించడానికి పాఠశాలలోని సిడబ్ల్యూఎస్‌ఎన్ విద్యార్థులను గుర్తించే విధానాన్ని తెలియజేస్తున్నామన్నారు. ఎపిసి జి.ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో, నీతి అయోగ్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మోహన్ సందీప్, రాష్ట్ర కోఆర్డినేటర్ టి.వనజ, జిల్లా కోఆర్డినేటర్ ఎల్.వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ పుష్పలత శ్యాంబాబు పాల్గొన్నారు.

రెండో రోజు గుణదల మాత మహోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రెండోరోజు గుణదలమాత మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 6 గంటలకు యాత్రికుల సందర్శనార్థమై బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్ కళావేదికపై కర్నూలు కతోలిక పీఠం బిషప్ గోరంట్ల జ్వాన్నేసు, విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికర్ జనరల్ ఫాదర్ యం.గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువు "సమిష్టి దివ్యపూజబలి" సమర్పించారు.

రెండో రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రెండోరోజు సోమవారం ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్రైస్తవ భక్తిగీతాలు, సెయింట్ ఆన్స్ స్కూల్ నర్సింగ్ విద్యార్థులు ప్రదర్శించిన 'నిరీక్షణ యాత్రికులు' సాంస్కృతిక కార్యక్రమాలు, కళాదర్శిని వారు ప్రదర్శించిన దేవుని కరుణ నృత్యరూపకం, నెహ్రూ పేట విచారణ "సంసోను డెలీలా" బుర్రకథ గుమ్మడి జయరాజు నాట్యమండలి ప్రదర్శించిన 'యేసుకప' నాటకం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి

మేరీ మాత ఉత్సవాలలో చైల్డ్ ట్రాకింగ్ టాగ్ ఏర్పాటు

వెస్ట్ తహశీల్దార్ ఇంతియాజ్ పాషా

వన్‌టౌన్ : ఘనంగా జరుగుతున్న ఈ ఏడాది మేరీమాత ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం నూతన టెక్నాలజీని ఉపయోగంలోకి తీసుకొని వచ్చింది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో ఈ ఉత్సవాల్లో పాల్గొంటున్న జన సంద్రంలో చిన్న పిల్లలు తప్పిపోకుండా తప్పనిసరిగా చైల్డ్ ట్రాకింగ్ టాగ్ ఏర్పాటు తప్పని సరి చేశారు. దీని వల్ల రద్దీ సమూహంలో పొరపాటున పిల్లలు తప్పిపోతే వారిని ఈ ట్రాకింగ్ ద్వారా సులభంగా గుర్తించి వారి తల్లితండ్రులకు అప్పగించే వీలు ఉంటుంది. ఈ వినూత్నమైన టెక్నాలజీ సిస్టంను రెండు రోజులుగా ఉత్సవాల్లో విధులు నిర్వహిస్తూన్న విజయవాడ పశ్చిమ ఎంఆర్ఒ ఇంతియాజ్ పాషా చూసుకుంటున్నారు. ఆయన దీని అవశ్యకత దర్శనానికి వచ్చే తల్లి దండ్రులకు తెలిపి వారి పిల్లలకు క్రమం తప్పకుండా ట్రాకింగ్ టాగ్ ఏర్పాటు చేయిస్తున్నారు.

చిన్నారికి చైల్డ్ ట్రాకింగ్ టాగ్ వేస్తున్న తహశీల్దార్

ఉత్తమ హాస్య నాటికగా 'ఆవేశంలో ఆనందం'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుమధుర కళా నికేతన్ హాస్య నాటికల పోటీల్లో ఉత్తమ ప్రదర్శనగా మల్లాది క్రియేషన్స్, హైదరాబాద్ వారి 'ఆవేశంలో ఆనందం' బహుమతి అందుకుంది. ప్రేక్షకులను ఆహ్లాదపరుస్తూ మూడు రోజులపాటు పి బి సిద్దార్థ కళాశాలలో జరిగిన నాటికల పోటీల్లో విజేతలుగా ఇవిఎస్ కళా సమితి, విజయవాడ వారి దంత వేదాంతం ద్వితీయ, భద్రం ఫౌండేషన్ వెల్ ఫేర్ సొసైటీ, విశాఖపట్నం వారి 'దొందు దొందే' నాటిక తృతీయ ఉత్తమ ప్రదర్శనగా నిలిచాయి. మద్దుకూరి ఆర్ట్ క్రియేషన్స్, చిలకలూరి పేట వారి 'మా ఇంట్లో మహాభారతం', సహృదయ, ద్రోణాదుల వారి 'వర్క్ ఫ్రం హోమ్' నాటికలు ప్రత్యేక జూరీ బహుమతులు పొందాయి. ఉత్తమ దర్శకుడుగా వాసుదేవ రావు (ప్రేమ పిచ్చి), ఉత్తమ రచయితగా మల్లాది రవికిరణ్ (ఆవేశంలో ఆనందం), ఉత్తమ నటిగా లహరి (వర్క్ ఫ్రం హోమ్), ఉత్తమ నటుడిగా ఎ.అర్జున్ (ఆవేశంలో ఆనందం), ప్రోత్సాహక బహుమతులు పి.రమేష్ బాబు (దంత వేదాంతం), కె.కుమారి(దొందు దొందే), ఉత్తమ ఆహార్యం పి శ్రీధర్ (మా ఇంట్లో మహాభారతం), ఉత్తమ సంగీతం సురభి ఎం నాగరాజు (దంత వేదాంతం) బహుమతులు అందుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎస్‌కె.మిశ్రో, సుబ్బరాయ శర్మ, కోట శంకర్ రావు వ్యవహరించారు. అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, డి.రామకోటేశ్వరరావు, కోనేటి సుబ్బరాజు (రంగస్థల నటులు), పి.మురళీకృష్ణ (జాషువా సాంస్కృతిక వేదిక), న్యాయవాది ధార సత్యనారాయణ, సామంతపూడి నరసరాజు (సుమధుర అధ్యక్షులు), పి.వి.భాస్కరశర్మ (ప్రధాన కార్యదర్శి), డాక్టర్ ఎంసి దాస్, డి.కైలాసరావు, పి.సూర్యనారాయణ మూర్తి కళాకారులకు బహుమతులు అందించి అభినందించారు.

బహుమతి అందుకుంటున్న దృశ్యం

ఎస్పీకి లారీ ఓనర్లు వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రోడ్డు ప్రమాదాల సందర్భంగా సీజ్ చేసిన వాహనాలను పోలీసుస్టేషన్ల నుండి విడుదలచేసే విషయమై విజయవాడలోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు సోమవారం సాయంత్రం కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆర్.గంగాధరరావును మచిలీపట్నంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినపుడు వాహనాల రికార్డులు పరిశీలించి సక్రమంగా ఉంటే పోలీస్ స్టేషన్‌లో డ్రైవరుకు బెయిల్ ఇచ్చి వాహనం విడుదల చేయాలని గతంలో డిజిపి జారీచేసిన ఉత్తర్వులు చల్లపల్లి పోలీస్ స్టేషనులో అమలు కావడం లేదని, ఫిబ్రవరి 2న ఏపీ 39 టి.యు.0305 లారీపై 304ఏ కింద కేసు నమోదుచేసిన పోలీసులు డ్రైవర్‌కి బెయిల్ మంజూరుచేసి కూడా లారీని విడుదల చేయలేదని వారు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా లారీని విడుదల చేయాలని ఎస్పీ ఆదేశించారు. లారీ ఓనర్ల జిల్లా సంఘం అధ్యక్షులు నాగుమోతు రాజా, మాజీ అధ్యక్షులు పి.రాఘవేంద్రరావు, రాష్ట్ర లారీ ఓనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, సభ్యులు ఎ.వి.ఎస్.సి. బోస్, అజయ్ బాబు ఎస్పీని కలిసినవారిలో ఉన్నారు.

బిహెచ్ఇఎల్ చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 40 వేల మంది ఉద్యోగులు కలిగి పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ వేలకోట్ల ఆదాయం కలిగిన బిహెచ్ఇఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కొప్పు సదాశివమూర్తిని ఎంఎల్ఎ సోమవారం సత్కరించారు. ఆయన స్వస్థలం జగ్గయ్యపేట కావటం మనకందరికీ ఎంతో గర్వకారణమని ఎంలేఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. దేశాభివృద్ధిలో బిహెచ్ఎల్ పాత్రపై ఎంఎల్ఎ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం నిహార్, నోముల రఘు, సదాశివమూర్తి సోదరుడు కొప్పు సుధాకర్ పాల్గొన్నారు.

డేటాహబ్‌ను ప్రారంభిస్తున్న కళాశాల యాజమాన్యం

డేటా సైన్స్ హబ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఏ.ఐ.హబ్ పేరుతో విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసింది. సోమవారం ఉదయం కళాశాల వెబినార్ హాలులో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, సిద్ధార్థ అకాడమీ విద్యాసలహాదారులు డాక్టర్ ఎల్.కె. మోహనరావు, ఐ.క్యు.ఎ.సి. కన్వీనర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, డేటా సైన్స్ శాఖాధిపతి డా.కొంపల్లి ఉదయశ్రీ జ్యోతిప్రకాశనం చేసి ఇన్నోడే వాయేజర్స్ ఎ.ఐ.హబ్ ప్రారంభించారు. విద్యార్థులను సాంకేతికంగా తీర్చిదిద్ది, పోటీ ప్రపంచానికి సంసిద్ధులను చేయడమే క్లబ్ లక్ష్యమని వారన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాజమాన్యం, విద్యార్థులు

పిబి సిద్ధార్థ ఫిజిక్స్ శాఖ సింటిలా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పి.బి.సిద్ధార్థ కళాశాల స్టూడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే సింటిలా 6.0 కార్యక్రమం పోస్టర్‌ను సోమవారం కళాశాలలో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, ఐ.క్యు.ఎ.సి. కన్వీనర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఫిజిక్స్ శాఖాధిపతి, సింటిలా సమన్వయకర్త డాక్టర్ టి.శ్రీనివాస కృష్ణ, భౌతికశాస్త్ర అధ్యాపకులు టి.పూజిత, డా. ఎస్కే ముస్వరీన్, జె.పాండురంగారావు, ఎన్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సింటిలా కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థులకు పి.పి.టి, క్విజ్, సైన్స్ మోడల్స్, వక్తృత్వం, సైన్స్ ట్రెజర్ హంట్, సంగీత, నృత్య, ఫొటోగ్రఫీ పోటీలను ఈ బుధవారం నిర్వహిస్తామని భౌతికశాస్త్ర శాఖాధిపతి, సింటిలా సమన్వయకర్త డాక్టర్ టి.శ్రీనివాసకృష్ణ తెలిపారు.

విఆర్‌ఒల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎపి రాష్ట్ర విఆర్‌ఒల సంఘం డైరీని మండల తహశీల్దార్ మనోహర్ ఆవిష్కరించారు. మండల ఎన్నికల డిటీ రాధిక, వీఆర్వోల సంఘం జిల్లాఅధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, జిల్లాఉపాధ్యక్షులు ఏలూరు రాంబాబు, విఆర్వో సంఘం మండలఅధ్యక్షులు హుస్సేన్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.